విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, మే 2023

బహిరంగ సభను జయప్రదం చేయాండి

విశాలాంధ్ర – ప్యాపిలి : డోన్ నియోజకవర్గం అభివృద్ధికై హంద్రీనీవా కాల్వ ద్వారా 40 చెరువులను నీరు నింపాలని. ప్యాపిలి మండలం మెట్టుపల్లి వద్ద టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులు చేపట్టాలని. బేతంచెర్ల మండలం పాణ్యం సిమెంట్ లో స్థానికులు 70% ఉద్యోగాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. డోన్ నియోజకవర్గం అభివృద్ధిని మే 17 ప్రారంభించిన సమరబేరి జీపుజాత శనివారం ప్యాపిలిలో మండలంలోని పీఆర్ పల్లె గుడిపాడు.మన్ దొడ్డి, పోతుదొడ్డి, ప్యాపిలి. వెంగళాంపల్లి. రంగాపురం. మెట్టుపల్లి. ఏనుగు మర్రి గ్రామాలలో పర్యటిస్తూ ప్యాపిలి బస్టాండ్ వద్ద ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రచార జాత కార్యక్రమానికి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు అధ్యక్ష వహించగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సారథ్యంలో. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సుంకయ్య. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్ సుగుణమ్మ. ఏఐటీయూసీ నియోజకవర్గ అబ్బాస్. ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాసు. శివయ్య.పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ. డోన్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఈ ప్రాంతంలో విస్తారంగా నాపరాయి గనులు ,సున్నపు రాయి గనులు, ఇనుప ఖనిజాలు ఉన్నాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిరుద్యోగులకు స్థానికంగా ఉద్యోగ కల్పన కల్పించాలని కోరారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసనసభ్యులుగా ఉన్న ఈ ప్రాంతంలో రైతుల.నిరుద్యోగుల. కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. కేవలం రైతు భరోసాకేంద్రాలు. సచివాలయాలు రోడ్లు నిర్మించి రాష్ట్రంలో ఏ నియోజకవర్గం అభివృద్ధి చెందినటువంటి డోన్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నంద్యాల విభజన అనంతరం డోన్ ప్రాంతం నిత్యం కరువుతో విలయతాండవం చేస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి లేక వల సలు వెళ్ళడం రైతులు సరైన సమయంలో వర్షాలు లేక పంట దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి కూడా గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతులు బలవంతపు ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల విచారకరమన్నారు.శాశ్వత కరువు పై పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు ప్రజలు ఇబ్బంది గురవుతున్నారన్నారు. మే 26వ తేదీ డోను పట్టణంలో సీపీఐ సమరభేరి భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ ,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు ,రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు కామ్రేడ్ పి రామచంద్రయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే. రామాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. డోన్ నియోజకవర్గం ప్యాపిలి, బేతంచెర్ల, డోన్ మండలం నుండి రైతులు ,కార్మికులు, కర్షకులు ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాసు, రామచంద్ర రెడ్డి ,రాము, గుడిపాడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటమే తప్ప ప్రయోజనం లేని పదోన్నతులు మాకెందుకు

విశాలాంధ్ర – నంద్యాల : ప్రచార ఆర్భాటమే తప్ప ప్రయోజనం లేని పదోన్నతులు మాకెందుకని ఎస్టీయూ నాయకులు పెదవి విరిచారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు అజాం బేగ్ మాట్లాడుతూ గత జనవరిలో ఎస్జీటీ నుండి ఎస్ఏలుగా పదోన్నతులకు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో పదోన్నతులపై కేస్ ఉన్నందున,ఆర్థిక శాఖ ఆమోదం లేనందున ప్రమోషన్ అని ఉత్తర్వులు ఇవ్వలేక పని సర్దుబాటని ఉత్తర్వులిస్తున్నామని, కానీ ఇవి ఖచ్చితంగా ప్రమోషన్లేనని ఎవ్వరు తిరస్కరించుటకు వీలులేదని నమ్మబలికి భారీగా ప్రచారం చేసి చివరికి ఇవి ప్రమోషన్లు కావు వీటిని రద్దుచేసి తిరిగి ప్రమోషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పడం హాస్యాస్పదం కాదా మాటతప్పడం కాదా మరి ఇప్పుడు జరగబోవు ప్రమోషన్లు నిజం అని నమ్మడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కనుక ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 2500 అదనపు అలవెన్స్ ప్రమోషన్లు కొనసాగిస్తూ, అవసరం లేదనుకొనేవారికి నాట్ విల్లింగ్ కు అవకాశం కల్పించి, హెచ్ఎం ప్రమోషన్లతో ఏర్పడిన ఖాళీలను,ం2 ప్రమోషన్లతో ఏర్పడిన ఖాళీలను కొత్తగా ఎస్జిటిలతో ప్రమోషన్లు కల్పించి అన్ని ప్రమోషన్లు జాయింగ్ తేదీల ఆధారంగా క్రమబద్ధీకరణ చేస్తే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, ఆఫీస్ ఇంఛార్జి సుబ్బయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేంద్ర రెడ్డి, సుబ్బయ్య, నాగేంద్ర కుమార్, నాగేశ్వర నాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర – చాగలమర్రి : జగనన్న లే అవుట్లలో గృహ నిర్మాణాలు వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని సిబ్బందికి నంద్యాల ఆర్డిఓ శ్రీనివాస్ సూచించారు. చాగలమర్రి పట్టణంలోని జగనన్నలే అవుట్లను ఆయన శనివారం పరిశీలించారు.పట్టణం లోని కస్తూరిభా,కూలూరు రస్తాలలో గల జగనన్నలే అవుట్లను పరిశీలించి మండల వ్యాప్తంగా ఎన్ని చోట్ల ఎన్ని గృహాలు పూర్తయ్యాయని సంబంధిత సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు.మండల వ్యాప్తంగా 2072 గృహాలు మంజూరు కాగా 352 గృహాలు పూర్తయ్యాయని,మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని ఆర్డిఓ వివరించారు.కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ మాధవరావు,డిఈ నాగరాజు,ఎంపిడీఓ భాగ్యలక్ష్మి,రీ సర్వే డిటి శ్రీనివాస రెడ్డి,ఏఈ షఫివుల్లా, మండల సర్వేయర్ కేశవ రెడ్డి,వర్క్ఇన్స్పెక్టర్లు శివ,ఓబులేసు,సచివాలయాల ఇంజనీరింగు సహాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు నియామకం

విశాలాంధ్ర – బేతంచెర్ల రూరల్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా డోన్ లో జరిగిన మహాసభలలో బేతంచర్ల మండలం రంగాపురం గ్రామానికి చెందిన రామతీర్థం శేషు మాదిగ ను నంద్యాల జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు శేషు మాదిగ మాట్లాడుతూమందకృష్ణ అన్న నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన అధ్యక్ష బాధ్యతలను జిల్లాలోని మాదిగ ఉద్యోగులందరినీ కలుపుకొని ఎస్సీ వర్గీకరణ సాధన కొరకు కృషి చేస్తానని,నాకు ఈ బాధ్యతలు అప్పచెప్పి న మందకృష్ణ మాదిగ అన్నకు కృతజ్ఞునిగా ఉంటానని,అలాగే రాష్ట్ర అధ్యక్షుడు భిక్షాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

సేవలతోనే గుర్తింపు

విశాలాంధ్ర– ఉయ్యాలవాడ: ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అయితే

మనం ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తే గుర్తింపు లభిస్తుందని ఉపాధి ఏపీవో రవి ప్రకాష్, ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు, ఏవో సత్యన్నలు అన్నారు. శనివారం జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు బదిలీపై వెళుతుండడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్రరెడ్డి కోనసీమ జిల్లాకు, ఓబుళరెడ్డి కాకినాడ జిల్లా, కాలేశా కర్నూలు జిల్లా, కంప్యూటర్ ఆపరేటర్ సుబ్బరాయుడు విజయనగరం జిల్లాకు, అలాగే మధు సుదర్శన్ రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ ఆళ్లగడ్డ మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీ అయిన ఉద్యోగులకు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలకు వైసీపీ నిరసన

విశాలాంధ్ర–బేతంచెర్ల రూరల్ : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

వైసీపీపై చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. శనివారం ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అధ్యక్షతన వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి, పాత బస్టాండ్ నందు నిరసన గళంతో నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని ప్రాంతంలో 50 వేల మంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు సెంట్ రూపంలో స్థలం ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి చర్యలు చేబడుతుంటే, రాజకీయ అజ్ఞానిగా ఉంటూ, ప్రభుత్వాన్ని ఎల్ల వేళలా ఇబ్బందులకు గురి చేయడమే తప్ప, హుందాగా వ్యవహరించే మనస్తత్వం కాదని,ఆ సేంట్ భూమిని లో మీ సమాధి కి కూడా సరిపోదని వ్యవహరించడం, మీ అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కౌన్సిలర్స్ దస్తగిరి,నిరంజన్,మద్దిలేటి స్వామి దేవస్థానం చైర్మన్ రామ చంద్రుడు,సర్పంచ్ లు రాజు, యాకోబు,నాయకులు ఆకుల రమణ,భాస్కర్, నాగేశ్వరరావు, నాగరాజు, సురేష్,ఎద్దులన్న,హెచ్ఎంటి మధు,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

విశాలాంధ్ర – బనగానపల్లి: బనగానపల్లె పట్టణంలో పలు అభివృద్ధి

పనులను నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాన్ సామున్ పరిశీలించారు. బేతంచెర్ల రోడ్డు డ్రైనింగ్ పనులను, బస్టాండ్ నుండి జిఎం టాకీస్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను , నూతనంగా నిర్మించిన ఎంపీడీవో భవనం, నూతన నిర్మిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ పాల్గొన్నారు.

వలంటీర్లకు పురస్కారాలు

విశాలాంధ్ర – వెలుగోడు : వెలుగోడు మండలానికి సంబంధించి ఇద్దరికి సేవ వజ్ర (రూ.30000) , 5 మందికి సేవ రత్న (రూ.20000) మిగతా వాలంటీర్లకు సేవ మిత్ర (రూ.10000) పురస్కారాలు వచ్చినట్లు ఎంపిడిఓ అమానుల్లా తెలిపారు. వాలింటీర్ల కు ఈ పురస్కారాలను 22 తేదీ రేగడగూడూరు గ్రామంలో, 23 వ తేదీ వేల్పనూరు గ్రామంలో , 24 వ తేదీ అబ్దుల్లా పురం, గుంతకందాల గ్రామాల్లో 25 తేదీ బోయరేవుల, మోత్కూరు గ్రామాల్లో, 26 తేదీ వెలుగోడు గ్రామంలో ని 5 సచివాలయల్లో పురస్కారాలు అందిస్తామని అన్నారు.

దేశంలోనే ధనిక సీఎంగా జగన్

విశాలాంధ్ర – బనగానపల్లి : కైప గ్రామం విడిది కేంద్రం నుంచి టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సాయంత్రం నాలుగున్నరను సమయంలో ప్రారంభమైంది.బనగానపల్లె పట్టణ సరిహద్దు చేరుకోవడంతో బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ తో పాటు 100 మంది మహిళలు లోకేష్ కు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు.బనగానపల్లి పట్టణంలోని జిఎం టాకీస్ కూడలి వద్ద బహిరంగ సభను ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడుతూ నేడు జగన్మోహన్ రెడ్డి దేశంలో ధనిక సీఎం గా అవతరించాడని పేదవారు మరింత పేదవారు అయ్యారని విమర్శించారు. వేయి రూపాయలు వాటర్ బాటిల్, ప్రతి నగరంలో విలసంతమైన భవనాలు తో, సొంత టీవీ సొంత ఛానల్ సిమెంట్ పరిశ్రమల జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సొంతమ న్నారు. సొంత బాబాయ్ చంపిన ధైర్యం చూసి భయపడుతున్నారని అవినాష్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఆర్టీసీ కరెంట్ బిల్లులు ఇంటి పన్నులు మద్యం రేట్లు పెంచేసి పేదవాడి నడ్డి విరుస్తున్నారన్నారు. రైతులు కల్తీ విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ తీసివేసి అన్యాయం చేశార. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలు100 రద్దు చేసిన నీచుడు సీఎం అన్నాడు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులను మోసం చేశాడని ఆఖరికి పోలీసు వారు కూడా రావాల్సిన డిఏలు టి ఏ లు నాలుగు సంవత్సరాలు అయినా ఇవ్వడం లేదన్నారు. మైనింగ్ ప్రాంతం కాబట్టి రాయల్టీ తగ్గిస్తామన్నారు. కొలిమిగుండ్ల మండలానికి పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మూడు గుంట నక్కలను ధైర్యంగా బిసిజనార్దన్ రెడ్డి ఎదుర్కొంటున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యేను కమిషన్ రామి రెడ్డిగా వర్ణిస్తూ టిడిపి హయాంలో చేసిన పనులకు 20 శాతం కమిషన్ వసూలు చేయడం వాస్తవం కాదని ప్రశ్నించారు. ఎంతో ప్రాధాన్యత గల బ్రహ్మంగారి కాలజ్ఞానం రాసిన రవుల కొండను తవ్వి కంకర అమ్ముకున్నారని లే అవుట్లు వేసిన వారి నుంచి ప్రతి ఎకరాకు 20 లక్షలు డబ్బులు వసూలు చేశారన్నారు. పేదవాడి బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపీ స్థానాలు 14 ఎమ్మెల్యే స్థానాలు గెలిపించాలని ప్రజలను కోరారు. మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లో1900 కోట్ల అభివృద్ధి పనులు టిడిపి ప్రభుత్వంలో చేయడం జరిగిందని. తమ ప్రభుత్వం లో రింగ్ రోడ్డు కొరకు 22 కోట్లతో శంకుస్థాపన చేస్తే ఒక అడుగు ముందుకు వెళ్లలేదన్నారు.312 కోట్ల రూపాయలతో జులరాశి రిజర్వాయర్ కు శంకుస్థాపన చేసి గాలికి వదిలేసారన్నారు. దద్దనాల చెరువుకు 22 కోట్ల రూపాయలతొ నీళ్లు పంపించడం జరిగిందన్నారు. సొంత నిధులతో 70 లక్షల రూపాయలతో ముస్లిం సోదరులకు షాదికాన నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గౌరు వెంకట్ రెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి,ఐ వి పక్కిరరెడ్డి, మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి, బిసి రామనాద రెడ్డి,టంగుటూరి సీనయ్య, సర్పంచ్ తులసి రెడ్డి, బెడుదల మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బండి మాలేశ్వర్ రెడ్డి, సంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, బొబ్బల గోపాల్ రెడ్డి, పురానుద్దీన్, ఖాసింబాబు, రాయలసీమ సలాం, అత్తర్ కలం, కృష్ణ నాయక్, అల్తాఫ్, పివి కుమార్ రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా లోకేష్ కు విద్యారంగ సమస్యలపై వినతి పత్రం

బనగానపల్లె నియోజకవర్గం లో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ కి నిరుద్యోగ, విద్యారంగ సమస్యలు సంబంధించి వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి.

కదలని తనయుడు.. కనుకరించని ప్రభుత్వం

విశాలాంధ్ర – చాగలమర్రి : తమకున్న రెండెకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూనే నడవలేని కదల్లేని స్థితిలో ఉన్న కుమారునికి వైద్యం చేయించుకుంటున్నారు. అతని వైద్యానికి రూ. 1.50 లక్షల వరకు అప్పులు చేశారు. తిరుపతి, ప్రొద్దుటూరు, కర్నూలు ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేదు. కనీసం ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని ప్రయత్నం చేసినా, వారికి నిరాశే ఎదురైంది. మెరుగైన వైద్యం చేయించేందుకు డబ్బులేక కదల్లేని స్థితిలోని కుమారుడిని ఎదురుగా పెట్టుకుని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు మండలంలోని తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన బాలు,నాగేంద్రమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె.వీరికి రెండు ఎకరాల భూమి ఉంది. వ్యవసాయమే వారి కుటుం బానికి జీవనాధారం. వీరి మొదటి కుమారుడు దస్తగిరి వైకల్యంతో జన్మించారు. కాళ్లు, చేతులు సక్రమంగా ఉన్నా కదల్లేని స్థితి. పుట్టిన సంవత్సరం వరకు ఎదురుచూశారు.

అందరిలాగే కాళ్లు, చేతులు ఉన్నా కదలలేదు. నడవలేదు. గమనించిన తల్లిదండ్రులు బాబుకు ఏడాది వయస్సు వచ్చినప్పటి నుంచి ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. తిరుపతి, ప్రొద్దుటూరు, కర్నూలు ఆసుపత్రులకు గత నాలుగేళ్లుగా తిరుగుతూనే ఉన్నారు. ఆసుపత్రుల ఖర్చుకు సుమారు రూ.రెండు లక్షలకుపైగా అప్పులు చేశారు. మెరుగైన వైద్యం చేస్తే నడక,చలనం వస్తుందని తెలిసిన ఆసుపత్రులకు ఖర్చులు పెట్టే ఆర్థిక స్థోమత లేక పోవడంతో ఏమి చేయాలో తెలియక ఆవేదన వ్యకం చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి అందని సాయం...బాలుడికి ప్రస్తుతం ఆరేళ్ళు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా సాయమందలేదు. బాలుడి తల్లిదండ్రులు కనీసం పింఛనైనా వస్తుందోమోనని దరఖాస్తు చేసినా మంజూరు కాలేదు. నాలుగేళ్లుగా బాలుడికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయ మందక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పించనైనా మంజూరు.చేయాలని వేడుకుంటున్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలకు వైసీపీ నిరసన

విశాలాంధ్ర – నంద్యాల : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడం తగదని చంద్ర బాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నమని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా పేర్కొన్నారు. పేదలకు ఇళ్లిస్తే సామాజిక అసమానత్వమని, స్మశానాలతో పోల్చడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబునాయుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గృహం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీనివాస సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేసే సెంటు స్థలాన్ని స్మశానాలతో పోల్చడం

చంద్రబాబు నాయుడు దురహంకారానికి నిదర్శనమన్నారు. రాబోవు కాలంలో పేద, బడుగు బలహీనవర్గాలు చంద్రబాబు నాయుడును అదే స్మశానంలో నిలబెడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గాలి, వర్షానికి కూలిన చెట్లు

విశాలాంధ్ర – పాములపాడు : మండలం లోని భానుముక్కల,ఎర్రగుడూరు, బానకచెర్ల గ్రామాలలో సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో కురిసిన వర్షం గాలికి రేకుల షెడ్లు లేసిపోయాయి పదుల సంఖ్యలో చెట్లు విరిగిపోయాయి రోడ్లకు అడ్డంగా పడి అంతరాయం కలిగింది, భానుముక్కుల గ్రామంలో 300 సంవత్సరాల క్రితం నుండి ఉన్న రావి చెట్టు గడ్డం దేవ సహాయం గడ్డం బాలమ్మ ఇండ్లపై పడడంతో దేవ సహాయం రేకుల షెడ్డు కూలిపోయింది, బాలమ్మ ఇండ్లు ఇంటి గోడ కూలింది నష్టం వాటిల్లింది కానీ అదే సమయంలో గడ్డం దేవ సహాయం ఇంటి రేకులు గాలికి లేచిపోతాయని అధికంగా గాలి లేవడంతో ఇంటిలో నుంచి మరొక చోటికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది ఎలాంటి ప్రాణాష్టం జరగలేదు ఆస్తి నష్టం జరగడంతో బోరున విలపించారు సంఘటన స్థలానికి భానుముక్కల వీఆర్వో హుస్సేన్ చేరుకొని పరిశీలించారు వీఆర్వోకు బాధితులు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు అలాగే భానుముక్కల లోని ఎంపియుపి స్కూల్లో చెట్టు కూలి ప్రహరీ గోడ పై పడటంతో ప్రహరి గోడ కూడా పడిపోయింది, మండలంలోని బానుముక్కల టర్నింగ్ వద్ద వేంపెంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లు కూలి పడడంతో సంఘటన స్థలానికి ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ యాగంటి, టవేశ్వర్ లు చెట్లను తొలగించి రవాణా సౌకర్యాన్ని పునరుదించారు, ప్రధాన రహదారిపై కూడా ఎర్ర గూడూరు భానుముక్కల టర్నింగ్ మధ్యలో కూలి విరిగిపడ్డాయి బానకచర్ల, టర్నింగ్ మధ్యన విద్యుత్ స్తంభాలు కూలి విరిగిపడ్డాయి.

వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు గోపాల్ నగర్ లో

107వ రోజు వార్డు కౌన్సిలర్ అనూష,వైసిపి నాయకులు సాయిరాంరెడ్డి, ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో మా జీవితాలలో ఆనందం నింపాయని ప్రజలు ఎమ్మెల్యేతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు సెంటు భూమి ఇచ్చిన పాపాన పోలేదని టిడ్కో గృహాలను లక్షల రూపాయలకు అమ్ముకోవాలని చూశారని వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం ఒక్క రూపాయికి టిడ్కో గృహాలను ఇచ్చామని, అలాగే 3006 మందికి జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలను మంజూరు చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే రెండో విడతలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బయ్య, శ్రీను సంపత్, షాకిర్, లక్ష్మి, వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

టీటీడీ ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

విశాలాంధ్ర – పగిద్యాల : మండల పరిధిలోని బీరవోలు గ్రామంలో సుంకుల పరమేశ్వరి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారంతో ముగిసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానము, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కర్నూలు జిల్లా కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రతిరోజు స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో భజనలు, స్వామి జయా దేవానందచే శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీత, ఉపనిషత్తులపై ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పగి ద్యాల, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఉమామహేశ్వర పీఠం బొగ్గుల శివారెడ్డి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మామిళ్ళపల్లి రమణయ్య శ్రేష్ఠి, పూజారి పెద్ద శివన్న, భజన మండలి అధ్యక్షులు నారాయణ, బాలస్వామి, కరణం రమణమ్మ, డీలర్ కుమారమ్మ, పుష్పావతమ్మ, నీలమ్మ, తదితర భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర – నంద్యాల : గత కొన్ని నెలల క్రితం నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో విద్యార్థినిలు తమకు ట్యాబ్ లేదా కంప్యూటర్ ను సాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఫాతిమా అనే మహిళ స్పందించి ట్యాబ్ లను తాను విద్యార్థినులకు అందిస్తానని చెప్పడం జరిగింది. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి స్ఫూర్తితో తనకున్న దాంట్లో ఎంతో కొంత పేదవారికి, అవసరార్థులకు సాయం చేయాలన్న ఉద్దేశంతో శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థినులకు ట్యాబ్ లను అందజేశారు. విద్యార్థినులు భవిష్యత్తుకు సాయం అందించడం సంతోషంగా ఉందని, ఫాతిమాను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ఆ మహిళను అభినందించారు. విద్యార్థినులు ట్యాబ్ లను ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, సాయి రామ్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో ఐదు రోజులపాటు మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఎంపీడీవో సుబ్బరాజు శనివారం తెలిపారు. ఈనెల 23, 24న బెలుం గ్రామం, 25న బెలుం సింగవరం, 30, 31న తుమ్మలపెంట గ్రామంలో మొబైల్ ఆధార్ ఎన్రోల్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. కొత్తగా ఉచిత ఆధార్ నమోదు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు, 15 సంవత్సరాల పిల్లలకు ఉచిత మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ సర్వీస్, మిగిలిన వారికి రు 100 రుసుముతో బయోమెట్రిక్ అప్డేట్,రు 50 లతో ఆధార్ లో అడ్రస్ మార్పు మొబైల్ నెంబర్ మార్పు, రు 30 లతో ఈ ఆధార్ కార్డు డౌన్లోడ్ తదితర సేవలను అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయినా కె.వి

సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలకు చెందిన కొంతమంది విద్యార్థులు వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. స్థానిక కళాశాలలో శనివారం ప్రైవేటు ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు వేతనము సంవత్సరానికి 2 లక్షల నుంచి 4.20 లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు. తమ కళాశాలలో చదివే డిగ్రీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యా నైపుణ్యాలకు ధీటుగా ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నమన్నారు. ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలను పొందే విధంగా దేశ్ పాండే వారి సహకారంతో కృషి చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ ఓబన్న ఉన్నారు.

ఎంపీని కలిసిన వాల్మీకులు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై నిరంతరం పోరాడుతున్న అనంతపురం ఎంపీ తలారి రంగయ్య కు కొలిమిగుండ్ల మండల వాల్మీకులు పలు సమస్యలను విన్నవించారు. శనివారం ఎంపీ స్వగ్రామమైన గోస్పాడు లో వాల్మీకులు కలిసి ఎస్టీ సాధన అంశంపై ఆయనతోచర్చించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో పార్లమెంట్లో ప్రస్తావన చేశానని, బిల్లు ఆర్.జి.ఐ వరకు చేరిందని ఎంపీ తెలిపినట్లు వారు తెలిపారు. నంద్యాల జిల్లా వాల్మీకి నాయకులు పులి కొండన్న, నాగేశ్వరరావు, మండల వాల్మీకులు పవన్ గోపాల్, మండ్ల సుధాకర్, శేఖర్, పెద్దయ్య తదితరులు ఎంపీని కలిశారు.

ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సరోజన వైద్యశాలలో అన్యాయంగా తొలగించిన 107 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగాలతో వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప కోరారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజనను కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ మునెప్ప మాట్లాడుతూ ఉద్యోగాలు ఇవ్వాలని 416 రోజుల నుండి ఆందోళన చేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం 37 ఉద్యోగాలు తొలగించిన కార్మికులతో భర్తీ చేయాలని, హాస్పిటల్ లో ఖాళీగా ఉన్నటువంటి ఇతర ఉద్యోగాలు కూడా తొలగించిన కార్మికులతో భర్తీ చేయాలని, 14 నెలలుగా గత కలెక్టర్ ఉద్యోగాలు ఇస్తామని బదిలీ కావడం వల్ల ఈ సమస్య మొదలుకొచ్చిందని గతంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విడతలవారీగా వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని గత కలెక్టర్‌కి చెప్పిన విషయాన్ని గుర్తు చేశామన్నారు. కలెక్టర్‌ను కలసిన వారిలో తొలగించిన ఉద్యోగులు లక్ష్మన్న ,బాలాజీ', రమణ ' ,విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎడిఫై స్కూల్ అగ్నిమాపక పత్రం రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎడిఫై ఇంగ్లీష్ మీడియం స్కూలు అగ్నిమాపక పత్రం రద్దు చేయాలని పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న డిమాండ్ చేశారు.శనివారం స్థానిక కర్నూల్ పట్టణంలో బి క్యాంప్ నందు అగ్ని మాపక కార్యాలయం అధికారికి సమస్యలతో కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. సోమన్న, పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ ధన దాహంతో ఢిల్లీలో ఉన్న సీబీఎస్‌సీ అధికారులను మాయమాటలతో మోసం చేస్తూ పర్మిషన్ తీసుకున్నారని అన్నారు. వాస్తవానికి గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంక్ నానుకొని స్కూల్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. పొరపాటున గ్యాస్ లీక్ అయిన, పెట్రోల్ బంక్ లో ప్రమాదం జరిగిన వందల మంది విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఉందన్నారు. సీబీఎస్ నిబంధన ప్రకారమే గ్యాస్ గోడౌన్ కానీ పెట్రోల్ బంకులు వద్ద కానీ ఉన్నటువంటి ప్రాంతానికి మూడు కిలో మీటర్ల దూరంలో పాఠశాలలు, కళాశాలలో ఉండాలని నిబంధనలు ఉన్నాయన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి ఎడిఫై స్కూల్ నిర్మాణం ఉందన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఎడిఫై స్కూల్లో అడ్మిషన్ చేర్చొకూడదని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది తక్షణమే ఎడిఫై స్కూల్ దగ్గరకు వెళ్లి ఫైర్ పర్మిషన్ రద్దుచేసి ఆ రిపోర్టును సీబీఎస్సీకి పంపియాలని కోరారు. ఎడిఫై స్కూల్ గుర్తింపు రద్దు చేసే వరకు వామపక్ష విద్యార్థి సంఘం పోరాటం చేస్తుందని అన్నారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శరత్, నగర కార్యదర్శి మునిస్వామి, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, షేక్షా, ప్రశాంత్, వీరేష్ పాల్గొన్నారు.

దిశా యాప్ పై అవగాహన

విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసుల జాబ్ చార్ట్ పై జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి శనివారం విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసు స్టేషన్ పరిధులలోని గ్రామ, వార్డు సచివాలయలలో విధులు నిర్వహిస్తున్న మహిళ పోలీసులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొదటి సారిగా సమావేశం అయ్యారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి సచివాలయం పరిది లో ఒక మహిళ పోలీసులను ,మీరు కూడా పోలీస్ వ్యవస్థలో ఒక భాగమన్నారు. గ్రామాలలో వరకట్న వేధింపులు, బాల్యవివాహేలు, కుటుంబ తగాదాలు, స్మార్ట్ ఫోన్ వాడే ప్రతి స్త్రీకి దిశ యాప్ గురించి అవగాహన పెంచాలన్నారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటాద్రి, డిపిఓ ఎఓ సురేష్ బాబు, సిఐలు, ఎస్సైలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మాజీ హమాలి మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలోని పెద్ద బోయగేరికి చెందిన మాజీ

హమాలి నాయకంటి సుంకన్న మృతదేహానికి ఎర్ర కండువా కప్పి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు, హమాలి సంఘం నాయకులు నివాళు లర్పించారు.గత 20 రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతు శనివారం మృతి చెందిన సుంకన్న కుటుంబ సభ్యులను కలిసిన వారు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రాజు,పట్టణ కార్యదర్శి రాముడులు మృతుని కుటుంబసభ్యులకు ఎల్లవేళలా సీపీఐ పార్టీ అండదండలు ఉంటాయని,వారికి ధైర్యం చెప్పారు.నివాళు లర్పించిన వారిలో హమాలి నాయకులు బజారి,మాజీ హమాలి సీనియర్ నాగరాజు,పులికొండ,చిన్న బజారి,మణికుమార్ తదితరులు ఉన్నారు.

21న స్విమ్మింగ్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : విజయవాడ నగరంలో 8వ సీనియర్ అంతర్ జిల్లా ఈత పోటీలను జూన్ 10న నిర్వహిస్తున్నట్లు జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహ చారి శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నందుకు కర్నూలు జిల్లా జట్టును ప్రాధికార సంస్థ ఈతకులంలో పోటీలు నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు ఈ పోటీల్లో పాల్గొన్నందుకు ఈనెల 21న కిసాన్ ఘాట్ దగ్గర ఉదయం 10 గంటల లోపు సిమ్మింగ్ పూల్ కు విద్యార్థి విద్యార్థులు తమ ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలను, ఫోటోలు తీసుకొని రావాలని వారు సూచించారు. 15 సంవత్సరాల పైబడి వారు మాత్రమే సీనియర్ అంతర్ జిల్లా ఈత పోటీలకు హాజరు కావాలని వారు కోరారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : లయన్స్ క్లబ్ కర్నూల్ మెల్విన్ జోన్

ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో 600 చల్లని మజ్జిగ ప్యాకెట్లను పాదాచారులు,ప్రయాణికులతో పాటు ఆటో డ్రైవర్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సేవా భావం కలిగి అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను చేయాలని సంకల్పం ఉన్నవారు అంతర్జాతీయ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ లో సభ్యత్వానికి 9396861308 నెంబర్ను సంప్రదించవచ్చన్నారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి లయన్ పి.సి పవన్ కుమార్, లయన్ డాక్టర్ సాబిర్ అహ్మద్, వై. ఏ సన్నలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ అధ్యక్షురాలు లయన్ రాయపాటి నాగలక్ష్మి, కార్యదర్శి లయన్ సి. గోవర్ధనగిరి,లయన్ మంజునాథ్ రెడ్డి, లయన్ మోహన్, కె .ఎన్ ఆర్ స్కూల్ అధినేత గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - వెల్దుర్తి : రైతు సంక్షేమములో ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుందని అలాగే రైతుల సంక్షేమము ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి అక్బర్ భాష ఆధ్వర్యంలో రాయితీ విత్తనములు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి చేతులమీదుగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పత్తికొండ మోహన్ విజయ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ వైయస్సార్ మండల కన్వీనర్ రవి రెడ్డి జడ్పిటిసి సుంకన్న వ్యవసాయ విస్తీర్ణ అధికారి రైతు భరోసా సిబ్బంది ప్రమీని ప్రమిత మండల రైతులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల బాలుడికి అరుదైన వ్యాధి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : అత్యంత అరుదైన నార్స్ వ్యాధితో బాధపడు

తున్న ఒక బాలుడికి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శ్వేత రాంపల్లి (పీడియాట్రిక్ న్యూరాలజీ) మరియు పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ బృందం - డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ వాసు, డాక్టర్ రవికిరణ్ సరైన సమయానికి సరైన చికిత్స చేసి, అతడిని కాపాడారు. సామాన్య ప్రజలతో పాటు వైద్య వర్గాల్లో కూడా పెద్దగా పరిచయం లేని ఈ వ్యాధికి సరైన చికిత్స అందించకపోతే ప్రాణాపాయం కూడా సంభవించే ప్రమాదం ఉంది. ఈ బాలుడి సమస్య, అతడికి అందించిన చికిత్స వివరాలను ఆస్పత్రికి చెందిన పీడియాట్రిక్ న్యూరాలజిస్టు డాక్టర్ శ్వేత రాంపల్లి తెలిపారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన తొమ్మిదేళ్ల దీపక్.. నాలుగో తరగతి చదువుతున్నాడు. ఉన్నట్టుండి నాలుగుసార్లు మూర్ఛ, ఒకరోజు జ్వరం వచ్చాయి. దాంతో కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు.అద్భుతమైన నర్సింగ్, ఫిజియోథెరపీ, న్యూట్రిషన్ నిపుణుల సాయంతో ఆ బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. ముందస్తుగా గుర్తించి, తగిన చికిత్సను త్వరగా ప్రారంభిస్తే ప్రాణాలను కాపాడచ్చు"అని డాక్టర్ శ్వేత రాంపల్లి ,డాక్టర్ నవీన్ రెడ్డి వివరించారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి

విశాలాంధ్ర - గూడూరు : మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి ఉన్నత శిఖరాలను చేరాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ తెలిపారు. శనివారం గూడూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభ కార్యక్రమాన్ని నగర పంచాయతీ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో మెప్మా అధికారి సూర్యనారాయణ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి మెప్మా అర్బన్ సెంటర్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్నడానికి విచ్చేసిన కోడుమూరు ఎమ్మెల్యే కు డ్వాక్రా మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పిఎస్ అస్లాం, బోయ లక్ష్మణ్, కౌన్సిలర్లు మద్ది, ఖలీల్, కిషోర్ ,కుమార్, నాయకులు పత్తిరంగడు, సత్యాలు, కిషోర్, ఏఈ నరసింహులు, సిఓ మద్దమ్మ ,విజయ్ రిసోర్స్ పర్సన్లు పొదుపు మహిళలు మరియు స్థానిక నాయకులు నేతలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను నివారించాలి

విశాలాంధ్ర - ఆలూరు : నకిలీ పత్తి విత్తనాలు అమ్మి రైతులను నట్టేట ముంచిన నకిలీ విత్తనాలను తయారు చేసే కంపెనీ ల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక వ్యవసాయ శాఖ ఏడిఏ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా విఫలమైందన్నారు. కొందరు దళారులు కర్నూలు ఉమ్మడి జిల్లాల నుంచి జర్మనేషన్ చేయని నకిలీ విత్తనాలను తెచ్చి గ్రామాల్లో బ్రాండ్ విత్తనాల పేరుతో యథేచ్చగా విక్రయాలు చేస్తున్నారన్నారు. తక్కువ ధరకు వస్తున్నాయని రైతులు సైతం ఆ విత్తనాలపై మొగ్గు చూపుతున్నారని, దీంతో నకిలీ విత్తనాలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలను తయారు చేసే కంపెనీ ల లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులకు 90% సబ్సిడీతో ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని గిడ్డయ్య డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు భూపేష్, ఓతురప్ప, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ మునిస్వామి, ఏఐటీయూసీ శివ నాయకులు భాష తదితరులు పాల్గొన్నారు.

బ్యూరో కర్నూలు : జిల్లాలో నకిలీ విత్తనాలు,నాణ్యతలేని విత్తనాల వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. శనివారం నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల వ్యవసాయ కార్యాలయాల దగ్గర ధర్నాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కర్నూలులోని కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పత్తి,మిరప నకిలీ విత్తనాలు పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు మాయమాటలు చెప్పి దొంగ వ్యాపారులు అమ్ముతున్నారు. నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతున్నారన్నారు. ఏడాది నకిలీ పత్తివిత్తనాల వలన రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలైనారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది 42 రకాల నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చి నట్లు నిర్ధారించారు.జేడీఏ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎం.ఏ.వో లు ఏ.డి.ఏ లు ఈ వ్యాపారాన్ని నివారించడం లేదు. వ్యవసాయ అధికారుల అశ్రద్ధ వల్ల ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు రెచ్చిపోయి దోచుకుంటున్నారని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలవారికి సమాచారం ఇచ్చినా ఏమీ చేయడం లేదన్నారు.90% సబ్సిడీ పై రైతులకు విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. గత సంవత్సరం నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.విత్తనాల షాపులలో ధరల పట్టికలు స్టాక్ బోర్డు లో ప్రదర్శించాలిలని, నకిలీ విత్తనాలు,నాణ్యతలేని విత్తనాలు అమ్మేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి,సీపీఐ నాయకులు కుమార్,బాబయ్య,నాగేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోసిగి : రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సమితి పిలుపుమేరకు నకిలీ విత్తనాలు, రసాయనక ఎరువులు అమ్మే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ శేఖర్‌కు శనివారం వినతి పత్రం ఇచ్చారు. రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఏం.గోపాల్ , యువజన సంఘం తాలుక కార్యదర్శి ఎం.రాజు రైతు సంఘం నాయకులు సిద్ధప్ప, రమేష్, గొర్రెల చిన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు : నకిలి విత్తనాల వల్ల మోసపోయి,పంటలు నష్టపోకుండా రైతులను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి రాజు,సిపిఐ నాయకులు రాముడులు అన్నారు.ఏపీ రైతు సంఘం పిలుపుమేరకు శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా మండల వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారి రసూల్ కు వినతి పత్రం అందజేశారు.దీనిపై స్పందించిన వ్యవసాయ అధికారి రసూలు మాట్లాడుతూ షాపుల్లో నకిలీ విత్తనాలపై దాడి చేశామని,గ్రామాల్లో కూడా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని మా దృష్టికి తెచ్చారు కాబట్టి త్వరలోనే గ్రామాల్లో కూడా తనిఖీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గొల్ల రాజు, రమేష్,హమాలిసంఘం నాయకులు బజారి, రైతులు వర్కూరు అయ్యన్న,నడిపెన్న, జమ్మలయ్య,చిన్నన్న పాల్గొన్నారు.

పెద్దకడబూరు : నకిలీ విత్తనాలను అరికట్టాలంటూ శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ గ్రామాలలో మధ్య దళారులు అధిక ధరలకు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, రమేష్, రాగన్న, చెక్క లసుమన్న, రామాంజనేయులు, కోతి లక్ష్మన్న, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

నందవరం : నకిలీ విత్తనాలను అరికట్టాలని, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పొంపన్న గౌడ్ అన్నారు.శనివారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా చాలా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి రాలేదన్నారు. నకిలీ విత్తనాలను అరికడతామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో ఏ మాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. విత్తనాలు అమ్మే డీలర్లు ఏ విత్తనానికి తాము గ్యారంటీ ఇవ్వమని చెబుతున్నారని తెలిపారు. రసాయనిక ఎరువులు కూడా కల్తీ వస్తున్నాయని, అధికారులు గుర్తించి నకిలీ విత్తనాలను, ఎరువులను అమ్మే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, మునిస్వామి, రామలింగడు, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : నకిలీ నాణ్యతలేనివి విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సూపర్ బజార్ లో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నరసప్ప ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలను అరికట్టి, నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపే దుకాణం యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ దుకాణాలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మీడియా కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి కార్యాలయ అధికారికి నకిలీ, నాసిరకమైన విత్తనాలు అరికట్టాలంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప, సిపిఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్, తిరుమలప్ప, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

ఆస్పరి : జిల్లాలో పశ్చిమ నకిలీ పత్తి విత్తనాలను యథేచ్ఛగా విక్రయిస్తున్నారని నకిలీ పత్తి విత్తనాలను అరికట్టాలని సిపిఐ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్ చేశారు శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రం ముందు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో తిమ్మయ్య మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా విఫలమైందని, నకిలీ విత్తనాలను తయారు చేసే కంపెనీ ల లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందు, రైతు సంఘం నాయకులు హనుమంతు, ఉరుకుందప్ప, రవి, శివన్న తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: సిపిఐ అనుసంధానమైన రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సమితి పిలుపుమేరకు నకిలీ విత్తనాలు, రసాయనక ఎరువులు అమ్మే వారిపై, కఠిన చర్య లు తీసుకోవాలని వారు అన్నారు. క్రిమినల్ కేసులు పెట్టాలని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అగ్రికల్చర్ ఏఓ రాజ శేఖర్ కు శనివారం వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కుర్వ నాగప్ప, హాసన్ సీపీఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : రోజురోజుకు నకిలీ విత్తనాలు,నాణ్యతలేని విత్తనాలు మార్కెట్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని అలాంటి దుకాణాలపై చర్యలు తీసుకోకుండా తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్నారని నకిలీ విత్తనాలను నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ ధర్నా కార్యక్రమానికి రైతు సంఘం తాలూకా కార్యదర్శి కేసి జబ్బర్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంపనగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం సత్తన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు. అనంతరం ఏవో కు మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు చిన్నన్న, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గురుడు, రైతు సంఘం నాయకులు యోహాన,కాజా,మాలిక్, రెడ్డి,దస్తగిరి,దాదావలి, మల్లికార్జున, వలి,మునుస్వామి తదితరులు పాల్గొన్నారు

వెల్దుర్తి : ఏపీ రైతు సంఘం పిలుపుమేరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల వ్యవసాయ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ వెల్దుర్తి మండలం కార్యదర్శి టి కృష్ణ, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి మాధవ్ కృష్ణ, జి. బాలురాజులు మాట్లాడుతూ మండలంలో నకిలీ విత్తనాలు లూజు విత్తనాలు జోరుగా అమ్ముతున్నారని ఈ నకిలీ విత్తనాలపై అధికారులు చర్య తీసుకుని రైతులను కాపాడాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు సిపిఐ మండల నాయకులు ఎల్లప్ప బుజ్జి రైతులు పాల్గొన్నారు.

సోమప్ప స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణ మాచాని సోమప్ప అంటే ఆనాడు దానధర్మాలు చేసి ప్రజలను ఆదుకుంటే ,కానీ నేడు అదే మాచని సోమప్ప పేరుతో నిలువునా దోపిడీ చేస్తున్నారని,ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డొనేషన్లు మరియు నెల ఫీజులు పేరుతో వేలాది రూపాయల దండుకునే తీరును వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మాచని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత అడ్మిషన్లు నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టంగా నిబంధనలు ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా, మాచని సోమప్ప పేరుతో ఉన్న పాఠశాలలో మాత్రం ఫీజులను దండుకోవడానికి ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తూ,అది కూడా ముందుగా ఒక కులానికి సంబంధించిన విద్యార్థులకు స్కూల్లో అడ్మిషన్స్ ఇచ్చిన తర్వాత మిగిలిన సీట్లను ఇతర కులాల విద్యార్థులకు అడ్మిషన్స్ జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మాచని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఒక కులానికి ప్రాధాన్త ఇవ్వడం దుర్మార్గమని, మాచాని సోమప్ప కుల మతాలకు అతీతమైన వ్యక్తినీ వారు తెలిపారు.కాబట్టి మాచాని సోమప్ప పాఠశాలలో కులాలకు అతీతంగా విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కులాలకు అతీతంగా విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి డొనేషన్ తీసుకోకుండా అడ్మిషన్లు ఇవ్వాలని వారు తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా మాచని సోమప్ప పేరుతో నడుపుతున్న పాఠశాలను, దోపిడి సంస్థ గా మార్చకుండా విద్యను అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖాదర్, దస్తగిరి, సమీర్, రఘు, వెంకటేష్, పి డి ఎస్ యు నాయకులు నరసింహారెడ్డి, వేరేష్, పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య

సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం వారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.శనివారం కర్నూలు మెడికల్ కాలేజ్ ఆవరణంలోని న్యూ లెక్చర్ గ్యాలరీ నందు ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యంతో, ఆరోగ్య మిత్రలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన మెరుగైన వైద్య సేవలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల నుండే కాకుండా ప్రైవేట్ ఆసుపత్రుల నందు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు కల్పిస్తూ వైద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ మొదలుపెట్టిందో అందుకు సంబంధించిన నాణ్యమైన వైద్య సేవలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని 47 నెట్వర్క్ ఆస్పత్రుల యాజమాన్యలను, ఆరోగ్య మిత్రలను కలెక్టర్ అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్ డా.రఘు, అడిషనల్ డిఎమ్ హెచ్ఓ డా.భాస్కర్, డిసిహెచ్ఎస్ డా.రాంజీ నాయక్, నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం, అరోగ్య మిత్రలు తదితరుల పాల్గొన్నారు.